క్లుప్తంగా

కల్యాణలక్ష్మి చెక్కు అందజేత



దేవరుప్పుల: రాజకీయాలకతీతంగా అర్హులైన లబ్ధిదారులకు ఇంటిముంగిట సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్ అన్నారు. ఆదివారం సీతారాంపురంలో కల్యాణలక్ష్మి పథకం లబ్ధిదారు ఓరుసు అలివేలు ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు. వార్డు సభ్యులు అంజమ్మ, సత్తయ్య, నాగరాజు పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

చిల్పూరు: జూన్ 1వ తేదీన హనుమకొండ జిల్లా మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే రెడ్డి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర రెడ్డి జేఏసీ అధ్యక్షుడు గోపు జయపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని చిన్నపెండ్యాలలో ఆదివారం సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. రవీందర్‌రెడ్డి, రామ్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఆలేటి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, భరత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సేవలు మరువలేనివి

రఘునాథపల్లి: బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అందించిన దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సేవలు మరువలేనివని టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య అన్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆయన పార్టీ నాయకులతో కలిసి టీడీపీ జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు ఎడ్ల మల్లేష్, ఉమ్మగోని నర్సయ్య, బాలక్క, శ్రీనివాస్ తదితరులు పాన్నారు.

కానిస్టేబుల్ వీరన్నకు ప్రశంసలు



చిల్పూరు: మండలంలోని గార్లగడ్డతండా గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లన్నగండి రిజర్వాయర్‌లో శనివారం భూక్య శేఖర్ నీటిలో మునిగి మృతి చెందిన సంఘటనలో చిల్పూరు పోలీస్ స్టేషన్ పెట్రో కార్ డ్యూటీ కానిస్టేబుల్ వీరు వీరన్న చూపిన ధైర్య సాహసాలకు ఆదివారం పలువురు ప్రశంసల జల్లులు కురిపించారు. వివరాలు.. శనివారం రిజర్వాయర్‌లో యువకుడు గల్లంతైన విషయాన్ని వీరన్న తెలుసుకున్నారు. వెంటనే ఎస్సై వినయ్‌కుమార్‌కు సమాచారం ఇచ్చి అక్కడికి చేరుకున్నాడు. అప్పటి వరకు రిజర్వాయర్ నీటిలోకి దిగేందుకు ఎవరూ సాహసించలేదు. దీంతో యువకుడు మునిగిన చోట వీరన్న దూకి శేఖర్‌ను భయటకు తీసుక వచ్చాడు. అప్పటికే శేఖర్ మృతి చెందాడు. కాగా, ఆదివారం సర్పంచ్‌లు భూక్య తులసి, బానోతు రూప్లా, బీజేవైఎం నాయకుడు గొల్లపల్లి వాసు, పన్నీరు అశోక్‌లు కానిస్టేబుల్ చూపించిన ధైర్యసాహసాలపై ప్రశంసల జల్లులు కురిపించారు.

ద్విచక్రవాహనాలు ఢీ..

కొడకండ్ల: ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఐదుగురికి గాయాలైన సంఘటన ఆదివారం మండలంలోని మొండ్రాయి గ్రామ శివారులో చోటు చేసుకొంది. స్థానికుల కథనం ప్రకారం సూర్యాపేట జిల్లా తిర్మలగిరికి చెందిన ఓర్సు వెంకన్న, రేణుక, మల్లమ్మలు ద్విచక్ర వాహనంపై రామన్నగూడెం వైపు వెళ్తుండగా తాటిపాములకు చెందిన యాకూ, అజయ్ పల్సర్ వాహనంపై మొండ్రాయి వైపు వస్తూండగా రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో మల్లమ్మ, అజయ్ కాళ్లు విరుగగా రేణుక, యాకూ, వెంకన్నలకు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో కొడకండ్ల, దేవరుప్పులకు చెందిన రెండు 108అంబులెన్స్‌ల్లో వారిని జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

రైలునుంచి జారిపడి యువకుడికి తీవ్రగాయాలు

జనగామ రూరల్: ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన ఆదివారం జనగామ మండలంలోని పెంబర్తి రైల్వేస్టేషన్ వద్ద చోటు చేసుకుంది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఎండీ అనాస్ అనే యువకుడు దానా పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి ప్రమాదవశాత్తు జారి పడడంతో కాళ్లు విరిగిపోయి తీవ్రంగా గాయాలయ్యాయి. అధికారుల సమాచారం మేరకు 108 సిబ్బంది అక్కడికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఈఎంటీ రాకేష్, సందీప్ తెలిపారు.

నష్కల్ రైల్వే స్టేషన్ సమీపంలో వ్యక్తికి..

చిల్పూరు: మండలంలోని నష్కల్ రైల్వే స్టేషన్ సమీపంలోని బ్రిడ్జి వద్ద ఆదివారం రైలు నుంచి జారి పడి వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్టేషన్‌ఘన్‌పూర్ 108 సిబ్బంది ఈఎంటీ హరికృష్ణ, పైలట్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని సాలిపుర గ్రామానికి చెందిన రాజేంద్రకజోడిక రైలు నుంచి జారి పడడంతో బ్రిడ్జి పైనుంచి నీళ్లలో పడిపోయాడు. గాయాలతో నీటిలోనే ఉన్న అతన్ని ఒడ్డుకు చేర్చిన సిబ్బంది అక్కడే ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

నీడనిచ్చారు..

వృద్ధురాలికి గూడు కట్టించిన 'ఫ్రెండ్లీకేర్' ఫౌండేషన్

- దాతల సహకారంతో 15 రోజుల్లో ఇంటి నిర్మాణం
- స్వచ్ఛందంగా సేవ చేసిన వలంటీర్లు



ప్రారంభానికి ముస్తాబైన ఇల్లు

కొడకండ్ల: మగ దిక్కులేక కుమార్తెతో కలిసి జీవనం సాగిస్తున్న వృద్ధురాలి కుటుంబానికి గాలివాన శాపంలా మారి రేకులు ధ్వంసమై దిక్కు తోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి ఫ్రెండ్లీకేర్ ఫౌండేషన్ అండగా నిలిచి ఇంటి నిర్మాణం చేసి నీడనిచ్చింది. మండలంలోని రామవరం గ్రామానికి చెందిన వృద్ధురాలు మహ్మద్ సైదాబీ కుమార్తె సలీమాతో కలిసి పక్కా ఇల్లు లేకపోవడంతో రేకులతో గూడు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటూ కూలీనాలి పనులతో జీవనం సాగిస్తున్నారు. ఇటీవల వీచిన ఈదురు గాలులతో రేకులు ఎగిరిపడి విరిగి పనికి రాకుండా పోవడంతో ఆ కుటుంబానికి దిక్కు తోచని స్థితి నెలకొంది. కుటుంబ దీనగాథను ఫ్రెండ్లీకేర్ ఫౌండేషన్.. వ్యక్తి ద్వారా తెలుసుకొన్న వెంటనే అధ్యక్షుడు పెద్దపూడి ప్రసన్నపాల్ ఇంటి నిర్మాణం చేసి అందిస్తామని హామీ ఇచ్చాడు. వాట్సాప్ వేదికగా ఆ కుటుంబ దీనగాథను వివరిస్తూ దాతలు సహకరించాలన్న ప్రసన్నపాల్ విజ్ఞప్తికి గంట వ్యవధిలోనే నగదు, వస్తు రూపంలో సహాయం చేసేందుకు ముందుకొచ్చారు.

15 రోజుల్లో ఇంటి నిర్మాణం పూర్తి..

దాతల సహకారంతో ఫ్రెండ్లీకేర్ ఫౌండేషన్ వలంటీర్లు 15 రోజుల పాటు శ్రమించి ఇంటి నిర్మాణం పూర్తి చేశారు. దాతలందించిన నగదు వస్తురూపంలో ఇచ్చిన రూ.70,750కి తోడుగా ఫౌండేషన్ ద్వారా రూ.10వేలు వెచ్చించి వలంటీర్లే స్వచ్ఛందంగా పగలు, రాత్రులు పనులు చేసి ఆ కుటుంబ జీవనానికి అనువైన రీతిలో ఇంటిని నిర్మించారు.

దాతలందరికీ కృతజ్ఞతలు..



నిరుపేద కుటుంబానికి గూడు కల్పించేందుకు వెంటనే ముందుకొచ్చి నగదు, ఇంటికి అవసరమైన వస్తు సామగ్రిని అందించిన దాతలందరికీ కృతజ్ఞతలు. రాత్రింబవళ్లు ఇంటి నిర్మాణ పనులు చేసిన వలంటీర్ల కృషితో నిరుపేద కుటుంబానికి గూడు కల్పించే భాగ్యం దక్కడం సంతోషంగా ఉంది. సోమవారం మహాత్మా హెల్పింగ్‌హ్యాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంట రవిందర్‌చే నూతన గృహ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహిస్తాం.

– ప్రసన్నపాల్, అధ్యక్షుడు, ఫ్రెండ్లీకేర్ ఫౌండేషన్

జనగామ ఎమ్మెల్యే టికెట్ నాదే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

బచ్చన్నపేట: జనగామ శాసన సభ సభ్యుడిగా టికెట్‌ను ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ నాకే ఇస్తారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆలేరు రోడ్డులో గల ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో రెండో దఫా ఆత్మీయ సమ్మేళనాన్ని మండల పార్టీ అధ్యక్షుడు బొడిగం చెంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ చొరవతో అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. మళ్లీ మూడో సారి బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టి కేటీఆర్‌ను సీఎంగా చూడడమే ఈ రాష్ట్ర ప్రజల ధ్యేయమన్నారు.

ఫ్లెక్సీపై ఫొటో లేదని నిరసన

బచ్చన్నపేట సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి ఫొటోను బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళన సభ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో వేయకపోవడంతో కార్యకర్తలు, వార్డు సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అలాగే కేసిరెడ్డిపల్లి కార్యకర్తలు పలు సమస్యల పట్ల మాట్లాడేందుకు మైక్ ఇవ్వమని అడుగగా వారి సమస్య పట్టనట్లు సభాధ్యక్షుడు వ్యవహరించారని నాయకులతో గొడవపడ్డారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి చొరవతో గొడవ సద్దుమణిగింది. రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, కనుకయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

జనగామ రూరల్: కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన రైతు, యూత్ డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వడ్లకొండ ఉపసర్పంచ్ జి.అనిల్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కొమ్మూరిక్యాంపు కార్యాలయంలో మండలంలోని వడ్లకొండ, గోపిరాజుపల్లి, గానుగుపహడ్, ఎల్లంల గ్రామాల యూత్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా పోరాటాలు నిర్వహించడంలో యువత కీలకం అని, పార్టీ ప్రకటించిన డిక్లరేషన్‌ను ప్రజల ముందుంచాలన్నారు. కష్టపడి పని చేసి జనగామలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. నాయకులు వెంకట్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

కడియం యువసేన శివునిపల్లి ప్రధాన కార్యదర్శిగా నాగేష్



స్టేషన్‌ఘన్‌పూర్: కడియం యువసేన శివునిపల్లి ప్రధాన కార్యదర్శిగా శనబోయిన నాగేష్‌ముదిరాజ్ నియమితులయ్యారు. ఘన్‌పూర్‌కు జంటపట్టణమైన శివునిపల్లిలో ఎంపీటీసీ బూర్ల లతాశంకర్, కడియం యువసేన మండల అధ్యక్షుడు జీడి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం యువసేన శివునిపల్లి గ్రామ కమిటీని ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా నాగేష్ ఎన్నికయ్యారు. అనంతరం నాగేష్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్‌ఎస్ పార్టీని మరింతగా పటిష్టం చేసేలా కృషి చేస్తానన్నారు.

వరంగల్ వెస్ట్ నియోజకవర కో ఆర్డినేటర్‌గా కొలిపాక సతీష్



కాంగ్రెస్ పార్టీ వరంగల్ వెస్ట్ నియోజక వర్గ కోఆర్డినేటర్‌గా డివిజన్‌కేంద్రానికి చెందిన పార్టీ జిల్లా నాయకుడు కొలిపాక సతీష్ నియమితులయ్యారు. ఈ మేరకు డివిజన్‌కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీలో తాను చేస్తున్న కృషిని గుర్తించి పార్టీ వరంగల్ వెస్ట్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియామకం కావడం సంతోషంగా ఉందని, పదవితో తన బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా శాయశక్తులా కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో పదవిలో నియమించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్‌ఠాక్రే, నాయకులు పొన్నాల లక్ష్మయ్య, భట్టి విక్రమార్క, సీతక్క, నాయిని రాజేందర్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వంశీచందర్‌రెడ్డి, వేంనరేందర్‌రెడ్డి, దొమ్మాటి సాంబయ్య, సింగపురం ఇందిరకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రైతుబంధు మండల కోఆర్డినేటర్‌గా శ్రీనివాస్‌రెడ్డి



బచ్చన్నపేట: రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్‌గా పడమటికేశ్వాపూర్ గ్రామానికి చెందిన చల్ల శ్రీనివాస్‌రెడ్డిని నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశాలను జారీ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న మండల కోఆర్డినేటర్ కల్లూరి సంజీవరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన స్థానంలో శ్రీనివాస్‌రెడ్డిని నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని తెలిపారు.

నిశాంత్ సేవలు చిరస్మరణీయం



నిశాంత్ స్మారక విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

జఫర్‌గఢ్: దేశ సరిహద్దు పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీరసైనికుడు నిశాంత్ సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని తీగారంలో కలకోట మైసయ్య కుమారుడు నిశాంత్ స్మారక విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి ఘన నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

కోలాట శిక్షణ తరగతులను వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న రవికుమార్

బచ్చన్నపేట: మండల కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో నిర్వహించే కోలాటం శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ జాతీయ పురస్కార అవార్డు గ్రహీత చౌదరిపల్లి రవి కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మహిళలు జీవనోపాధి పొందడానికి కోలాట శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కోలాటం శిబిరాన్ని తెలంగాణ భాషా సాంస్కృతి, సిద్దిపేట పెరల్స్ ఆర్ట్స్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ శిక్షణలో 100 మందికి కళల పట్ల మెలకువలను నేర్పుతామని, వారు పలు చోట్ల ప్రదర్శనలు ఇచ్చి జీవనోపాధి పొందుతారని చెప్పారు. శిక్షణ శిబిరాలను మండల కేంద్రంలో ఈనెల చివరి వరకు ఏర్పాటు చేస్తామన్నారు. ఆసక్తి గల మహిళలు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమ కొరియోగ్రాఫర్ సుంకరి శరత్‌కుమార్, శిక్షకులు ఏదుల మహేశ్వరి, బడికె కవిత, మండల సమన్వయ కర్త సిద్దులు పాల్గొన్నారు.

4న సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభ



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

జఫర్‌గఢ్: జూన్ 4న సీపీఐ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్వహించే ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం నాయకులు, కార్యకర్తలు సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరించేందుకు కొత్తగూడెంలో సీపీఐ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు అన్ని వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని ఆయన కోరారు. పార్టీ నాయకులు కూరపాటి చంద్రమోళి, ఎండి యాకుబ్‌పాష, పెండ్యాల సమ్మయ్య, మంద బుచ్చయ్య, అన్నెపు అజయ్, ప్రభాకర్, వెంకటయ్య, రాజయ్య పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించాలి



దేవరుప్పుల: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



చిల్పూరు: సమ్మేళనంలో పాల్గొన్న మల్కాపూర్ 1998-99 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు



స్టేషన్‌ఘన్‌పూర్: ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

దేవరుప్పుల: ఓనమాలు నేర్చుకొని ఉన్నత స్థాయిలో నిలిచిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృదికి సహకరించాలని పూర్వ గురువులు బిల్లా సోమిరెడ్డి, యామ రామచంద్రయ్య, మర్రి గోపాల్‌రెడ్డి సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని అక్షర గార్డెన్‌లో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల 1979-1980 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు దశాబ్దాల కిందట చిలిపిచేష్టలతో విద్యాభ్యాసం చేసిన తీరుతో బాల్యస్మృతులు, జ్ఞాపకాల అనుభవాలను పంచుకున్నారు. ఈ కారయక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1998-99 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమాన్ని పూర్వవిదార్థి, ఉప సర్పంచ్ బబ్బుల వంశి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారయణ, పాపిరెడ్డి, కుమారస్వామి, సర్పంచ్ కొంగరి రవి, ఎడవెల్లి మాధవరెడ్డి, శంకరయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ పూర్వ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం



జనగామ: దశాబ్దకాలం పాటు విద్యార్థి సంఘం ఎన్‌ఎస్‌యూఐలో కలిసి పని చేసి జీవితంలో స్థిరపడిన మిత్రులు ఆదివారం ఒక్కచోట కలుసుకుని ఆత్మీయతను పంచుకున్నారు. పట్టణంలోని సిద్దిపేట రోడ్డు ఓంసాయి గార్డెన్‌లో 1997-2007 వరకు కలిసి చదువుకుని ఆర్గనైజేషన్‌లో పని చేసిన పూర్వ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన పూర్వ మిత్రులు ఒకరికొకరు కష్టసుఖాలను పంచుకున్నారు. విద్యార్థి పోరాటాల సమ యంలో ఎదుర్కొన్న ఘటనలను గుర్తుకు చేసుకున్నారు. సంఘ ఉద్యమంలో కలిసి నడిచిన పలువురు స్నేహితులు అకాల మరణం పొందగా వారిని గుర్తుకు చేసుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. జేఎన్టీయూహెచ్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శాడగొండ కరుణాకర్ రెడ్డి, ఆలీంపురం ఎంపీటీసీ మహమ్మద్ మసూద్, మిత్రులు సాదం మధుయాదవ్, జక్కుల వేణు మాధవ్, కౌన్సిలర్ చందర్ రావు, జ్యోతి భాస్కర్, పత్తి రాజేశ్వర్, దాసరి శేఖర్, వెంకటరమణ, ఐలయ్య, రమేష్, శీను, గిరి యాదవ్, సిద్దులు, రాజు బాలాజీ, సరిత, పాల్గొన్నారు.

ఇప్పగూడెంలో..

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1997-98 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంరెడ్డి, ఎల్లయ్య, యాదగిరి, మంగు జయప్రకాష్, పాఠశాల ప్రస్తుత పీఈటీ గిరెడ్డి ప్రమోద్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ వారాల రాజు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

బచ్చన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని గోపాల్‌నగర్‌లోని 174 సర్వేనంబర్ ప్రభుత్వ భూమిలో కొందరు నాయకులు అధికారుల అండదండలతో సేద్యం చేస్తుండగా నిరుపేదలు ఇటీవల గుడిసెలు వేసుకుంటే అధికారులు తొలగించారని అన్నారు. కానీ ఇటీవల కొందరు బడా నాయకులు అధికార బలంతో ఆ భూమిని సేద్యం చేసుకుంటూ గుడిసెలను వేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులను నమోదు చేయించారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిలో ఎవరైనా సేద్యం చేస్తే గూడు లేని పేదలతో గుడిసెలను వేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రావుల రవీందర్‌రెడ్డి, అశోక్, సుధాకర్, నర్సింహులు ఉన్నారు.

సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



పాలకుర్తి: మాట్లాడుతున్న నవీన్

నర్మెట: మండలకేంద్రంలోని కేఎస్ఆర్ గార్డెన్స్‌లో మంగళవారం (రేపు) ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్ అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరవుతున్నారని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేడు ఆత్మీయ సమ్మేళనం

పాలకుర్తి: ఈ నెల 29(సోమవారం)న నిర్వహించనున్న బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ పిలుపునిచ్చారు. ఆదివారం బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కడుదుల కర్నాకర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బృందావన్ గార్డెన్‌లో నేడు నిర్వహించే ఆత్మీయ సమ్మేళన సమావేశంలో అన్నివర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి మదార్, గ్రామ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పట్టణ కార్యదర్శి ఎడవెల్లి కృష్ణ, పాలకుర్తి ఇన్‌చార్జ్ చిక్కుడు రాములు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

బ్రాహ్మణ భవనం ప్రారంభోత్సవానికి తరలిరండి

జనగామ: ఈ నెల31వ తేదీన రంగారెడ్డి జిల్లా గొపన్‌పల్లిలో సీఎం కేసీఆర్ చేతులమీదుగా ప్రారంభించనున్న బ్రాహ్మణ భవనం ప్రారంభ కార్యక్రమానికి తరలిరావాలని జిల్లా గౌరవ అధ్యక్షుడు మఠం చండీశ్వర్, జిల్లా సంఘం అధ్యక్షుడు త్రిపురారి మనోహర్ శర్మ, ప్రధాన కార్యదర్శి యల్లంభట్ల కరుణాకర్ శర్మ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ఏర్పాటుచేసి, తమ సమాజానికి బాసటగా నిలిచారన్నారు.

పరామర్శ

నర్మెట: మల్కపేటకు చెందిన తేజావత్ చిరంజీవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, విషయం తేలుసుకున్న కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి సహకారంతో బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించిన పార్టీ నాయకులు బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు లాలు, ఉపసర్పంచ్ బాల్‌సింగ్, మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్, నర్మెట యూత్ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, నాయకులు తదితరులు ఉన్నారు.

చేయూత

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వద్ద ఈనెల 8 జరిగిన రోడ్డు ప్రమాదంలో కుమారుడు పన్నీరు బాలాజీ మృతిచెందగా తండ్రి రాజు కాలు విరిగి తీవ్రగాయాల పాలైనాడు. కాగా, మృతుడి మిత్రులు 1997-98 (ఇ)బ్యాచ్ పూర్వ విద్యార్థులు బాలాజీ తండ్రిని ఆదివారం పరామర్శించి మేమున్నామంటూ రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో జహీరొద్దీన్, ఇంద్రసేన, హరిగోపాల్, టికటపల్లి శ్రీను ఉన్నారు.

బాల్యస్నేహితుల సాయం

దేవరుప్పుల: మండలంలోని మాధాపురానికి చెందిన సిరికొండ నర్సింహచారి మృతి చెందాడు. కాగా, ఆ కుటుంబానికి కోలుకొండ హైస్కూల్‌లో చదివిన బాల్యస్నేహితులు రూ.20వేల నగదు, అర క్వింటాల్ బియ్యం అందించారు. వెంకటేశ్వర్లు, గూడూరి వెంకటేశ్వర్లు, భిక్షపతి, కుమార్ ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పూర్వ విద్యార్థులు

స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ బాధ్యులు ఆదివారం ఎమ్మెల్యే రాజయ్యను క్యాంపు కార్యాయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివునిపల్లి జెడ్పీఎస్ఎస్‌లో 50 సంవత్సరాల్లో చదువుకున్న పూర్వవిద్యార్థులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాగా, పాఠశాల మౌలిక వసతుల కోసం సహకారం అందించాలని ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించారు.

దుర్గామాతకు పూజలు

బచ్చన్నపేట: మండలంలోని లక్ష్మాపూర్, నారాయణపురంలో దుర్గామాత ఆలయాలలో ఆదివారం పూజలు నిర్వహించారు. దుర్గామాత పండుగను నిర్వహించి వారం రోజులు గడిచినందున తిరుగు వారం పండుగను గ్రామస్తులు ఘనంగా చేపట్టారు. ఆలయాల వద్ద జంతు బలులను ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం

దేవరుప్పుల: ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితమని సర్పంచ్ వంగ పద్మ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని చిన్నమడూరు రెవెన్యూ పరిధిలో సర్పంచ్ వంగ పద్మ వెంకటేశ్వర్లు 60 మందికి, మార్కెట్ డైరెక్టర్ మైదం జోగేశ్వర్ 40 మంది దివ్యాంగుల కోసం వేర్వేరు కార్యక్రమాల్లో ఆర్టీసీ సంస్థకు నగదు చెల్లించి ఉచితంగా బస్సుపాస్‌లు అందజేశారు. దివ్యాంగులకు ఉచిత బస్సులు అందేలా ప్రజాప్రతినిధుల తోడ్పాటును పలువురు అభినందించారు.

భగవద్గీతను చదవాలి

బచ్చన్నపేట: ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదివి అందులోని సారాంశం ఆధారంగా సత్ ప్రవర్తనతో జీవించాలని త్రైత సిద్ధాంత ప్రభోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక అధ్యక్షులు దేవేంద్ర అన్నారు. ఆదివారం మండలంలోని భోనకొల్లూర్‌లో మాట్లాడుతూ గ్రామస్తులకు పలు ధర్మ మార్గ సూక్తులను వివరించారు. శ్రీనాథ్‌శ్రేష్ఠ, పంచాక్షరి, ఉపేందర్, సాయి, రాజు, ప్రసాద్, లత, లలిత పాల్గొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక భారతీయ సంస్కృతి

పాలకుర్తి టౌన్: భారతీయ సంస్కృతి భిన్నత్వాంలో ఏకత్వానికి ప్రతీక అని పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సాహితీవేత్త డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ అన్నారు. ఆదివారం అస్సాం రాజధాని గుహటిని ఆష్టాదశ శక్తి పీఠాల్లో ప్రధానమైన కామాఖ్య దేవాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా అయన మాట్లాడారు. భౌగోళిక సామాజిక సాంస్కృతిక పరిస్థితుల్ని అర్థం చేసుకోవడానికి తనకీ పర్యటన ఎంతో ఉపయోగ పడిందని అన్నారు.